# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోండి
- వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- బందోబస్తు మధ్య పోలింగ్ స్టేషన్లకు ఈవీఎంలు,సామగ్రి తరలింపు



వనపర్తి, నవంబర్ 29 : వనపర్తి నియోజక వర్గం లో నిర్వహించునున్న అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పూర్తయినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. జి ల్లా కేంద్రం శివారులోని చిట్యాల ఏఎంసీ గోదాం వద్ద ఏర్పాట్లు చేసిన ఎన్నికల సామగ్రి తరలింపు కేంద్రాన్ని రిటర్నింగ్ అధికారి తిరుపతి రావుతో కలిసి కలెక్టర్

పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ నియోజక వర్గంలోని 296పో లిం గ్ కేంద్రాలు, 28 రూట్ల వా రీగా ఎన్నికల సామగ్రిని సంబంధిత ఎన్నికల సిబ్బంది, అధికారులను భద్రత దళాలతో తరలించినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గు రువారం నియోజకవర్గంలో జరిగే పోలింగ్ ప్రక్రి



డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో సామగ్రిని సరి చూసుకుంటున్న సిబ్బంది

వరకు పోలింగ్ నిర్వహించే విధంగా పోలింగ్ సిబ్బందిని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తరలింపు కేంద్రంలో అన్ని పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 28 రూట్లు వారీగా 14 కౌంటర్లను ఏర్పాటు చేసి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా మెటీరియల్, ఈవీఎంలు ఎన్నికల సామగ్రి అందజేసి కట్టుదిట్టమైన భద్రత మధ్య రూట్‌ల వారీగా పంపించినట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బంది నిబంధనలు తూచా

తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎ న్నికలు నిర్వహించాలని ఆదేశించారు. సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ ఎన్నికల నిర్వహ



ఎన్నికల సామగ్రి తీసుకొని బస్సు ఎక్కుతున్న సిబ్బంది



వివరాలు నమోదు చేయించుకుంటున్న ఎన్నికల సిబ్బంది



ఎన్నికల సామగ్రి, సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉన్న బస్సులు

యకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు తెలిపారు. నియోజవర్గంలోని 296 కేంద్రాల్లో ఉదయం 7నుంచి సాయంత్రం 5గంటల

ణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకొని రేపు ఉదయం 5:30 గంటలకు మాక్‌పోలింగ్ ప్రారంభించాలన్నారు. అన్ని క్లియిర్ చేసిన తర్వాత ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభించి ముగించాలని సూచించారు. ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా నచ్చిన అభ్యర్థికి ధైర్యంగా ఓటు వేయాలని ప్రజలను కోరారు.



ఎన్నికల సామగ్రి తో వెళ్తున్న సిబ్బంది

## పోలింగ్ బూత్‌ల అలంకరణ



వనపర్తి టౌన్, నవంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులు ఓటర్లను ఆకర్షించి ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు పోలింగ్ కేంద్రాలను అలంకరించారు.

జిల్లా కేంద్రంలోని 13వ వార్డు రాంనగర్ కాలనీలోని మెగానగర్ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ నంబర్ 136ను (మోడల్) ఆదర్శ , యూత్ కేంద్రాలుగా తీర్చిదిద్దారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ ఒకేషనల్ కళాశాలలో మహిళా పోలింగ్ కేంద్రం, అదేవిధంగా 144వ బూత్ బాలుర జూనియర్ కళాశాలలో దివ్యాంగుల పోలింగ్ కేంద్రాలను మామిడి తోరణాలు, బెలూన్స్, రంగురంగుల ముగ్గులతో తీర్చిదిద్దారు. ప్రత్యేకంగా అలంకరించి ఏర్పాటు చేశారు. రంగురంగుల ముగ్గులతో ఎంతో ఆకర్షణీయంగా అలంక రించారు. ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించు కోవాలని అధికారులు సూచించారు.







పోలింగ్ కేంద్రాలను బెలూన్స్, మామిడి తోరణాలతో ముగ్గులతో అలంకరించి వేసిన ముగ్గులు



ఎన్నికల సామగ్రి తీసుకొని పోలింగ్ కేంద్రానికి బయలుదేరుతున్న సిబ్బంది